## చంద్రబాబుపై కక్ష సాధింపు!



2


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



తిరుపతి నెల్లూరు



శనివారం 14 అక్టోబర్ 2023 పేజీలు : 6


## రూ. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు కాపాడిన...

# తహసీల్దారు శివరామ సుబ్బయ్య

### 70 ఎకరాల భూమి కబ్జా

### ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- మాచవరంలో దర్జాగా భూ కబ్జాలు
- భూ ఆక్రమణదారులపై తహసీల్దార్ ఉక్కు పాదం
- 70 ఎకరాల్లో హెచ్చరిక బోర్డులు
- ఆక్రమిత భూముల్లోకి ప్రవేశిస్తే క్రిమినల్ కేసులు
- తహసీల్దార్ శివరాం సుబ్బయ్య హెచ్చరిక



కబ్జాకు గురైన భూములను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

కోట్ల విలువ చేసే దాదాపు 70 ఎకరాలు ప్రభుత్వ భూమిని కాజేయడానికి ప్రయత్నించిన కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడిన తాసిల్దార్ శివరామ సుబ్బయ్య . పరిశీలించేందుకు వెళ్లగా రెవెన్యూ యంత్రాంగంపైనే భూబకాసురులు తిరుగుబాటు చేశారు. దీంతో ఓజిలి తహసీల్దార్ శివరామ సుబ్బయ్య మరింత కన్నెర్ర చేసి ఆక్రమణకు గురైనటువంటి భూములను స్వాధీనం చేసుకునేందుకు నేరుగా రంగంలోకి దిగారు.నాయుడుపేట రూరల్ సీఐ సోమయ్య సారథ్యంలో పెళ్లకూరు, ఓజిలి, చిట్టమూరు, దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ల ఎలు పోలీసు సిబ్బందితో రంగంలోకి దిగి ఆక్రమణలకు గురైన భూములను స్వాధీనంచేసుకుని శభాష్ అనిపించుకున్నారు.

**మాచవరం లో భూ ఆక్రమణలపై తహసీల్దార్ కన్నెర్ర.భూములు స్వాధీనానికి రంగం సిద్ధం**

2

-రెవెన్యూ యంత్రాంగంపై తిరుగబడ్డ ఆక్రమణదారులు.భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఆక్రమణల తొలగింపు .భూములలోని నిమ్మచెట్లు సైతం తొలగించిన అధికారులు దాదాపు 70ఎకరాల వరకు ఆక్రమణకు గురైనట్లుగా తెలిపిన తాసిల్దార్

-భూమాయగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా చర్యలు చేపట్టిన తాసిల్దార్

ఓజిలి మండలంలోని మాచవరం గ్రామరెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 207,226లో ఉన్న ప్రభుత్వ భూములు లో ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా ప్రభుత్వ భూములు ఆ ఆక్రమించుకున్నట్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు మధ్య కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను తాసిల్దార్ శివరాం సుబ్బయ్య కాపాడారు. రెవిన్యూ సిబ్బంది, జేసీబీ సహాయంతో పొలాల్లో నాటిన నిమ్మ చెట్లను ఇతర చెట్లను తొలగించారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.భూములకు ధరలు పెరగడంతో అక్రమ దారుల చూపు ప్రభుత్వ భూముల వైపు మళ్లిందన్నారు. తప్పుడు సర్వే నెంబర్లు వేసి ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి కుట్రలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కబ్జా దారుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కబ్జాలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేసిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు సహకరించడంతో ఆక్రమణలు తొలగించడం జరిగిందన్నారు. అక్రమణ దారులు ఎంతటి వారైనా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్న ప్రభుత్వ భూములకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఆక్రమణ తొలగించడానికి భారీ పోలీస్ బందోబస్తు మధ్య కల్పించిన నాయుడుపేట సి ఐ వి సోమయ్యకు, ఓజిలి ఎస్ఐ డి ఆదిలక్ష్మి, సారధ్యంలో పోలీస్ సిబ్బందికి, రెవెన్యూ సిబ్బందితోసహకారంతో ఆక్రమణలు తొలగింపు.ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ శివ రామ సుబ్బయ్య హెచ్చరించారు. ప్రభుత్వ భూమి ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి.ప్రభుత్వ భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉండేలా భూములను పరిరక్షిద్దామని పిలుపునిచ్చారు.ప్రభుత్వ భూములు కబ్జా చేయడం చట్టరీత్యా నేరం. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు.

ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )



మాచవరంలో కబ్జాకు గురైన భూములు ఇవే

ప్రజాప్రశ్న
శనివారం 14 అక్టోబరు 2023



## చంద్రబాబుపై కక్ష సాధింపు

- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్
- అధినేతకు ఏం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత..
- ప్రజా క్షేత్రంలో ఎదుర్కోలేక జగన్ కుట్రలు
- ఈ ప్రభుత్వం పై మాకు నమ్మకం లేదు
- మా నాయకుడికి ఏమైనా జరిగిందో ఎంతకైనా తెగిస్తాం

**తమ అధినేత చంద్రబాబుపై వైకాపా ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టి అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో రెండేళ్లు విచారణ చేసిన సీఐడీ ఒక్క రూపాయి కూడా. దారి మళ్లించినట్లు నిరూపించలేకపోయిందన్నారు. తెదే. పాకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే చంద్ర బాబును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ప్రజలంతా అన్ని విషయాలు గమనిస్తున్నారని, తొందర్లోనే వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు.అనా రోగ్యం దృష్ట్యా చంద్రబాబును సూపర్- స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు. సీఎం జగన్ ప్రజాక్షేత్రంలో ఎదు ర్కోలేక కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని.. మండిపడ్డారు. చంద్రబాబుపై కక్ష సాధింపు.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడిపై వైకాపా ప్రభుత్వం కాక్షసాధిస్తోందని మండిపడ్డాయి. ఆయన ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వమే వహించాలని, ఏదైనా జరిగితే క్షమిం చేది లేదని ఆయన హెచ్చరించారు. అధినేత ఆరోగ్యంపై శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ ప్రభుత్వం పై మాకు నమ్మకం లేదు మా నాయకుడికి ఏమైనా జరిగిందో ఎంతకైనా తెగిస్తాం అంటూ హెచ్చరించారు.**

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అవినీతి బుర దలో నిండా మునిగిన సీఎం జగన్మోహన్ రెడ్డి కుట్రపూరితంగా చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టారని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆరోపించారు. ఈ ప్రభుత్వం పై మాకు నమ్మకం లేదు మా నాయకుడికి ఏమైనా జరిగిందో ఎంతకైనా తెగిస్తాంచంద్రబాబు గారిని వెంటనే సూపర్ స్పెషాలిటి హస్పిటల్ లో చేర్పించి వారు కోలుకునే వరకు హాస్పిటల్ లోనే ఉంచాలని పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మీడియాతోమాట్లాడుతూ.జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని స్కిల్ డెవలప్మెంట్ లో ఆక్రమణలు జరిగియాని గత 34 రోజులుగా వారిని రిమాండ్ లో ఉంచారు.వారిని రిమాండ్ కు పంపినప్పటి నుండి మానసికంగా హిసించి సైకో ఆనందం పొందాలని కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు.క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబు నాయుడు గారిని ఆరోగ్యపరంగా దెబ్బకొట్టి ప్రజాక్షేత్రంలో రానివ్వకుండా ఉండేందుకు ఈ ముఖ్యమంత్రి గారు కుట్ర చేస్తున్నారు.40 ఏళ్ళకు పైగా రాజకీయ జీవితం , 14 సంవత్సరాలు సీఎం గా పని చేసిన వ్యక్తిని అన్యాయంగా అరెస్ట్ చేయడమే కాకుండా సౌకర్యాలు కల్పించకుండ ఇబ్బంది పెడుతున్నారు. వారికి దీర్ఘకాలంగా ఆయనకున్న చర్మ సంబంధిత సమస్య కారణంగా వేడి నీళ్లు అందించమని కోరారు.స్కిన్ అలేర్జి కారణంగా చంద్రబాబు నాయుడు గారు వేడి వాతావరణంను తట్టుకోలేరు.ఈ విషయం ను మొదట్లో జైలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన నిర్లక్ష్యం చేశారు. డీ హైడ్రేషన్ వల్ల అస్వస్థకు గురయ్యే వరకు ఎం చేస్తున్నారు.మా నాయకుడు నెల రోజులలో 5 కేజీ ల బరువు తగ్గడం ఆందోళన కలిగిస్తుంది. ఆయన ఆరోగ్యం క్షీణిస్తే ఎవరిది బాద్యత?. టెస్టులు చేసిన డాక్టర్లు కాకుండా జైలు సూపరింటెండెంట్ హెల్త్ రిపోర్ట్ ఇవ్వడం ఏంటని అన్నారు.చంద్రబాబు నాయుడు కి ఇచ్చిన మందులను ఆయన పర్సనల్ డాక్టర్లు కు ఎందుకు చూపించలేదు.చంద్రబాబు ని తక్షణమే సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో చేర్పించాలని, వారు కోలుకునే వరకు ఆస్పత్రిలో ఉంచాలని, నిపుణుల బృదంతో నిత్యం పర్యవేక్షణ ఉంచాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణం అధ్యక్షులు పులిమి శ్రీనివాస రావు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి దువ్వూరు రవీంద్ర రెడ్డి, పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు తాటాపూడి ఇశ్రాయల్ కుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసుపాక పెంచలయ్య,తక్కిళ్లపాటి చంద్ర మౌళి,పట్టణం మైనారిటీ అధ్యక్షులు అలీ హుస్సేన్,యువత వేముల సునీల్,సోగ శ్రీకాంత్, అల్లం వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు పాల్పడితే చర్యలు

- గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్ హెచ్చరిక
- ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్, క్వార్జ్ అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు
- ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు, గ్రావెల్, క్వార్జ్ తరలించిన వారిపై చర్యలు
- అక్రమ మైనింగ్ చేస్తున్నా వ్యాపారస్తులు జాగ్రత్తగా ఉండాలి
- గూడూరు డివిజన్ లో పలు ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ పై నిఘా
- అక్రమ గ్రావెల్, క్వార్జ్, ఇసుక తరలిస్తే మెసేజ్ పెట్టండి చాలు :ఆర్డివో
- గూడూరు రూరల్ పరిసర ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో నిఘా
- ఎక్కడైనా హిటాచిలు, జె సి బిలతో అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరిపితే సీజ్ చేస్తాం
- అక్రమ మైనింగ్ చేయాలంటే వణుకు పుట్టేటట్టు చేస్తా :ఆర్డివో
- అక్రమ మైనింగ్ చేస్తున్న వ్యాపారస్తులు మూట ముళ్ళు సర్దుకొని వెళ్లిపోండి
- గ్రావెల్, క్వార్జ్, పల్వర్.అక్రమంగా తరలించే మాఫియా పై కఠిన చర్యలు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు డివిజన్ లో ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం. కిరణ్ కుమార్ అన్నారు. శనివారం గూడూరు ఆర్డివో కార్యాలయం లో అక్రమ మైనింగ్ తరలింపు పై ఆర్డివో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డివో కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు, గ్రావెల్ తరలించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తిరుపతి జిల్లా గూడూరు డివిజన్ లో సైదాపురం, బాలయపల్లి, గూడూరు రూరల్ మండలంలో అక్రమంగా గ్రావెల్ తెల్లరాయి ఎక్కడపడితే అక్కడ తవ్వి తరలిస్తూ ప్రభుత్వ ఆదాయం కు గండికొడుతున్నారు అనీ తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ భూముల్లో పెద్ద పెద్ద గుంతలు చేసివెళ్లిపోతున్నారు అనీ చెప్పారు. అంతేకాకుండా గ్రావెల్, క్వార్జ్ మైనింగ్ చేసేందుకు ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు తెలిపారు.మాఫియా ఇష్టరాజ్యంగా ప్రభుత్వ భూముల్లో గ్రావెల్, క్వార్జ్ కోసం గుంతలు తవ్వి పర్యావరణ పరిరక్షణ కు ఆటంకం కలిగిస్తున్నారు అనీ చెప్పారు. రాత్రి వెళ్లాలో మాఫియా వల్ల నిద్రలేని రాత్రులు గడుపుతున్నాం అనీ తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు రాత్రి వెళ్లల్లో ఫోన్ లు చేయడంతో అధికారులు పరుగులు తీస్తున్నారు అనీ తెలిపారు. తప్పులు, మోసాలు, అక్రమాలు మాఫియా చేస్తూ అడ్డుకోనే అధికారులు పై బురద చల్లడం సబబు కాదుఅన్నారు.అందువల్ల గ్రామాల్లో అక్రమాలకు చెక్ పెడుతూ ఉక్కు పాదం మోపాలని నిర్ణయించుకున్నట్లు ఆర్డివో వెల్లడించారు. అక్రమ మైనింగ్ విచ్చలవిడి అయిపోయింది దీనిని అరికట్టకపోతే ప్రభుత్వానికి నష్టం జరిగే పరిస్థితి ఉంది అన్నారు. అందువల్ల



అక్రమ మైనింగ్ ల పై చర్యలు తీసుకుంటున్నాము అనీ చెప్పారు. గ్రామాల్లో అక్రమ మైనింగ్ జరుగుతుంటే సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలాన్ని కి చేరుకొని వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది తెలిపారు.గ్రామాల్లో అక్రమ మైనింగ్ జరుగుతుంటే ఎవరైనా తన దృష్టికి వారికి మంచి బహుమతి ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. నేటి నుండే అక్రమ మైనింగ్ ల పై దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. ఇంకనుండి అక్రమ మైనింగ్ లేకుండా చూడడమే తన కర్తవ్యం అనీ చెప్పారు. అక్రమ మైనింగ్ చేసే వ్యాపారస్తులకు ఒకటే చెబుతున్న మీరు ఎక్కడైన హిటాచీలతో ప్రభుత్వ భూముల్లో త్రవ్విన వాహనాల్లో గ్రావెల్,తెల్లరాయిని తీసుకోకపోవడం కనిపించిన ఉపేక్షించే పరిస్థితి లేదు అన్నారు. మాఫియా పై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకుంటాం అనీ హెచ్చరించారు. ఎవరైనా అక్రమ దారులు ఉంటే మోటముళ్ళు సద్దుకొని వెళ్లాలని సూచించారు.



## విజయసాయిరెడ్డి ని కలిసిన బల్లి కళ్యాణ్ దంపతులు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** రాజ్యసభ ఎంపీ, నెల్లూరు తిరుపతి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ విజయ సాయి రెడ్డి నెల్లూరు కి విచ్చేయడం తెలిసిందే. గత రెండు రోజులు నుండి నెల్లూరు జిల్లా సమీక్ష సమావేశాల్లో పాల్గొనేందుకు నెల్లూరుకి విచ్చేసిన రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే,శాలువాతో సత్కరించినఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి టి.టి.డి మెడికల్ అడ్వైసర్ డా.శ్వేత దంపతులు.సమావేశం విరామ సమయంలో విజయసాయి రెడ్డి ని సన్మానించిట్లు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ తెలిపారు.జిల్లా లో రాజకీయ పరిస్థితులపై విజయసాయి రెడ్డి ఆరా తీసినట్లు సమాచారం.

## కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను కాపాడిన తాసిల్దార్ శివరామ సుబ్బయ్య

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** ఓజిలి మండలంలోని మాచవరం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ, మేత పొరంబోకు, అటవీ భూములను కొందరు అక్రమార్కులు దురాక్రమణ చేశారు.పశువులు, మూగజీవాలకు మేతకోసం కేటా యించిన భూములను సైతం కబ్జాచేసి ఆక్రమణలకు తెరలేపారు. దాదాపు 70 ఎకరాల ప్రభుత్వ భూములను పోటాపోటీగా ఆక్రమించుకునేందుకు కొంతమంది భూమాయగాళ్లు సిద్దమై పోయారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఓజిలి తహసీల్దార్ శివ రామ సుబ్బయ్య హెచ్చరించారు. భూముల ధరలు ఆకాశాన్ని అందుతున్నాయి . ఓజిలి మండలం లోని మాచవరం గ్రామ సర్వే నెంబర్ 207,226 సర్వే నంబర్ లో గల కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూ ఆక్రమణదారులు రాజకీయ పరపతిని ఉపయోగించి కోట్లాది రూపాయలను విలువ చేసే ప్రభుత్వ భూములను ఏం చెక్క కబ్జా చేసి ఏళ్ల తరబడి ఆ భూముల్లో నిమ్మ, సవక ,జామాయిల్, మినుము పంటలు సాగుచేసి ఏళ్ల తరబడి దర్జాగా అనుభవిస్తున్నారు. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఓజిలి తాసిల్దార్ శివరామ సుబ్బయ్య కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను భూ ఆక్రమిత దారుల నుంచి శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు.రెవిన్యూ రికార్డులను పరిశీలించి అన్ని భూములకుపట్టాలు లేకపోగా వాటిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్



బందోబస్తుతో ఆ భూములను హెచ్చరిక బోర్డులతో స్వాధీనం చేసుకున్నారు. ఆక్రమితదారులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పట్టాలు ఉంటే వాటిని తమ వద్దకు తీసుకురావాలని ఆక్రమితదారులకు సూచించారు. తమ అనుమతి ఆక్రమిత భూముల్లోకి ఎవరు ప్రవేశించిన ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుని విలువైన ప్రభుత్వ భూములను కాపాడుతామని ఆయన హెచ్చరించారు. తాసిల్దార్ పర్యవేక్షణలో సీఐ వైవి సోమయ్య, ఓజిలి ఎస్ఐ డి.ఆదిలక్ష్మి, ఎస్ఐలు రెవెన్యూ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శనివారం 14 అక్టోబరు 2023

# నెల్లూరు సిటీ టికెట్ అనిల్ కుమార్ దే



▶▶ వైసీపీ అభ్యర్థిని ప్రకటించిన విజయసాయిరెడ్డి

▶▶ వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని దిశానిర్దేశంలి

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి మళ్లీ అనిల్ కుమార్ యాదవ్ పోటీ చేస్తారా? వైసీపీ అధిష్టానం అనిల్ కుమార్ యాదవ్‌కు టికెట్ ఇచ్చేందుకు సుముఖంగా లేదా? సర్వేలలో అనిల్ కుమార్ యాదవ్‌కు ప్రతికూల ఫలితాలు వచ్చాయా? బాబాయ్ రూప్ కుమార్ యాదవ్‌తో బెడిసికొట్టడం ఒక కారణం కావొచ్చా? అనిల్ కుమార్ యాదవ్‌కు ధీటైన వ్యక్తి లభించకపోవడంతో ఇక అనిల్ కుమార్ యాదవ్ దిక్కని భావిస్తోందా? మాజీమంత్రి నారాయణను ఢీకొట్టడం ఒక్క అనిల్ కుమార్ యాదవ్ వల్లే సాధ్యమని హైకమాండ్ భావించిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అనిల్ కుమార్ యాదవ్‌కు ఈసారి టికెట్ డౌటేనని ప్రచారం ఉంది. సర్వేలలో సైతం ప్రతికూల ఫలితాలు రావడంతో ఈసారి టికెట్ రాకపోవచ్చనే ఊహాగానాలు వినిపించాయి. ఒకప్పుడు అనిల్ కుమార్ యాదవ్‌కు అన్నీ తానై వ్యవహరించిన బాబాయ్ రూప్ కుమార్ యాదవ్ వేరు కుంపటి పెట్టడం.. కొడుకుపై విమర్శల దాడికి దిగడంతో ఒకవేళ టికెట్ ఇచ్చినా గెలవడం అసాధ్యమనే ప్రచారం జరిగింది. అయితే అనిల్ కుమార్ యాదవ్ మాత్రం టికెట్ తనకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే వైసీపీ అధిష్టానం నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి మళ్లీ అనిల్ కుమార్ యాదవ్‌నే బరిలోకి దించాలని భావించింది. ఆర్థిక, అంగ సామర్థ్యుడు అయినటువంటి మాజీమంత్రి నారాయణను ఢీ కొట్టడం ఒక్క అనిల్ కుమార్ యాదవ్‌తోనే సాధ్యమని భావించిన అధిష్టానం ఆయనకే మళ్లీ టికెట్ ప్రకటించింది. ఈ మేరకు వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ప్రకటించేశారు. అనిల్ కుమార్ యాదవ్‌ను వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీ విజయసాయిరెడ్డి దిశానిర్దేశం చేశారు.

–అభ్యర్థి అనిలే

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. కొన్ని నెలల వ్యవధి మాత్రమే ఉన్న నేపథ్యంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటన చేస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి మూడు రోజులుగా పర్యటిస్తున్నారు. నెల్లూరు నగరంలోని విపిఆర్ కన్వర్షన్ సెంటర్లో నెల్లూరు సిటీకి సంబంధించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షలో అంతా కలిసి పని చేయాలని విజయసాయిరెడ్డి సూచించారు. అసంతృప్తులను బుజ్జగించారు. నెల్లూరు జిల్లా వైసీపీకి కంచుకోట అని అలాంటి కంచుకోటలో మళ్లీ పాగా వేయాలని దిశానిర్దేశం చేశారు. వైసీపీ నుంచి ఇద్దరు ముగ్గురు బయటకు వెళ్లినంత మాత్రాన పార్టీకి ఒరిగేదేమీలేదని చెప్పుకొచ్చారు. వైసీపీని గెలిపించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం నెల్లూరు సిటీ వైసీపీ అభ్యర్థిగా మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా విజయ్ సాయి రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నుంచి అనిల్ కుమార్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనిల్ పేరును ప్రకటించగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు.

–వైఎస్ జగన్ వెంటేనన్న అనిల్

2024 ఎన్నికల్లో నెల్లూరు సిటీ నియోజకవర్గం టికెట్ అనిల్ కుమార్ యాదవ్‌కు ఇవ్వరనే ప్రచారం జరిగింది. ఈసారి అనిల్ కుమార్ యాదవ్‌కు మొండి చేయి తప్పదని ప్రచారం నేటికీ జరిగింది. అయితే ఈ ప్రచారం నేపథ్యంలో శుక్రవారం ఉదయం సమీక్షలో అనిల్ కుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ టికెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా తాను వైసీపీలోనే కొనసాగుతానని ప్రకటించారు. వచ్చే ఎన్నికల బరి నుంచి తనను తప్పుకోమని సీఎం జగన్ ఆదేశిస్తే నిరభ్యంతరంగా తప్పుకుంటానని తెలిపారు. టికెట్ ఎవరికి ఇచ్చినా వారి కోసం కలిసి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నేరుగా చెప్పినా పర్వాలేదు... ఫోన్ చేసి చెప్పినా పర్వాలేదని తన విధేయత ప్రకటించారు. ఇలాంటి ప్రకటన చేసిన క్షణాల్లోనే అనిల్ కుమార్ యాదవే అభ్యర్థిగా విజయసాయిరెడ్డి ప్రకటించడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

-అసమ్మతికి చెక్ పెట్టేదెలా?

మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు మళ్లీ టికెట్ కేటాయించడంతో అసంతృప్తులను ఏవిధంగా బుజ్జగిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. బాబాయ్–అబ్బాయ్‌ల మధ్య నెలకొన్న అసమ్మతికి ఎలా ఫుల్ స్టాప్ పెడతారు అనేది ఆసక్తికరంగా మారింది. ఒకప్పుడు అబ్బాయ్ అనిల్ కుమార్ యాదవ్‌కు అన్నీ తానై వ్యవహరించిన రూప్ కుమార్ యాదవ్ అనంతరం దూరమయ్యారు. ఏకంగా ఇరువురు మధ్య వార్ నెలకొంది. నువ్వెంతంటే నువ్వెంత అని ఒకరినొకరు పరోక్షంగా సవాళ్లు విసురుకున్నారు. అలాగే కొంతమంది కార్పొరేటర్లు సైతం ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తీరుపట్ల అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ అసంతృప్తిని అధిష్టానం ఎలా చక్కదిద్దుతుంది అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ అసమ్మతిని తొలగించకపోతే వైసీపీకి ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యే అవకాశం లేకపోలేదు.



## ఎటువంటి విచారణకైనా సిద్ధం

### గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తనపై గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద రావు చేసిన ఆరోపణలపై ఎటువంటి విచారణకైనా సిద్ధమని ఆర్డీవో ఎం.కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. మొన్నటి వరకు తనను ఇంద్రుడు చంద్రుడు అని ఎమ్మెల్యే పొగిడారని చెప్పారు. ఇప్పుడు తాను అవినీతిపరుడిగా కనిపిస్తున్నానా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తనపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలన్నారు. ఆరోపణలపై ఎటువంటి విచారణకైనా సిద్ధమని ఆర్డిఓ ఎం కిరణ్ కుమార్ స్పష్టం చేశారు.

## నానికి అవకాశం – అభివృద్ధికి సోపానం

▶▶ ప్రకృతికి అభివృద్ధి తోడైతే రాష్ట్రానికి ఆదాయం పెంపు

▶▶ ఓట్లతో రోల్ మోడల్ గా ఎమ్మెల్యే చెవన్న

▶▶ మునిగి పోనున్న వైసీపీ పడవ

▶▶ అందుకే దొంగ ఓట్లుపై ఆధారపడుతున్న వైసిపి పడవ

▶▶ ఇంటికి మీ పులివర్తి నానీ కార్యక్రమం లో పులివర్తి సుధారెడ్డి



**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :** యర్రావారిపాలెం, యర్రావారిపాలెం మండలం లో మీ ఇంటికి మీ పులివర్తి నానీ కార్యక్రమం లో భాగంగా యర్రావారిపాలెం పంచాయితీ లో పర్యటిస్తున్న పులివర్తి సుధారెడ్డి ఇంటింటి కి వెళ్లి నానికి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని తెలియజేసారు. ఎంతో అభివృద్ధి చేసి కోట్లు ఖర్చుపెట్టామని చెపుతున్నప్పటికి ఆ జాడే కనపడటం లేదని సుధారెడ్డి విమర్శించారు. ప్రకృతికి అభివృద్ధి తోడైతే ఆదాయం పెరుగుతుందని సుధారెడ్డి తెలిపారు.దొంగఓట్లకు రోల్ మోడల్ గా చంద్రగిరి నియోజకవర్గం మారిందని విమార్శించారు.వైసీపీ పడవ మునిగిపోతుందని తెలిసి దొంగ ఓట్ల పై ఆధారపడుతోందని ఐనా ఈ ఎన్నికల్లో వైసీపీ పడవ మునిగి పోతుందని సుధారెడ్డి తెలిపారు. అడ్డదారుల్లో గెలవడంకాదు నిజాయితీ గా ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలను ఓట్లడిగి గెలవాలని తెలిపారు. ప్రజలు ఎమ్ ఎల్ ఏ తో ముఖా ముఖి గా మాట్లాడే అవకాశం కల్పిస్తే సమస్య లు చెప్తారు అంతేగాని అధికారుల చాటున పర్యటిస్తే ప్రజలు సమస్య లు చెప్పలేరని సుధారెడ్డి తెలిపారు. ప్రజల సమస్య లు వింటూ నాని ని ఎమ్ ఎల్ గా గెలిపిస్తే మీ సమస్య లు తీర్చి అభివృద్ధి చేస్తామని సుధారెడ్డి తెలిపారు.యర్రావారిపాలెం, బసిరెడ్డి గారిపల్లి, బేరిపల్లి, బండాకాడపల్లి, మేదరపల్లి లో ఇంటింటికి తిరుగుతూ టిడిపి అధికారం లోకి వస్తే చేసే అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమం లో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిరుపతిలోని “తెలుగు అకాడమి”కి మంగళం పాడేసారా

▶▶ రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతిలోని కవులు,కళాకారులు, పౌర సమాజం, మేధావులు, తెలుగు భాషాభిమానులు మౌనం వీడాలి తెలుగు సంస్కృత అకాడమీ కార్యకలాపాలను గుంటూరు నుంచి కాకుండా తిరుపతిలో కొనసాగించేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని అకాడమీ చైర్మన్ కి తెలిసేలా స్పందించాలని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు సంస్కృత అకాడమి,తెలుగు యూనివర్సిటీని గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయని ఏపీ సీఎం జగన్ ఆదేశాలతో తిరుపతిలో తెలుగు అకాడమీ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తామని అట్టహాసంగా ప్రకటించి పుణ్యకాలం పూర్తవుతున్నా ఇప్పటివరకు కార్యరూపం దాల్చకపోవడంలోని ఆంతర్యం ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. తిరుపతి కేంద్రంగా తెలుగు సంస్కృత అకాడమీ ఏర్పాటు చేస్తున్నామని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటించారని అకాడమీ చైర్మన్ శ్రీ లక్ష్మి పార్వతి అద్దె భవనంలో ప్రారంభించారని మరి అధికారులు తిరుపతిలో ఎందుకు కార్యకలాపాలను కొనసాగించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుపతి ఆధ్యాత్మిక నగరంగా, విద్యా కేంద్రంగా విరాజిల్లుతుందని, తెలుగు అకాడమీ ఏర్పాటు చేసి సంవత్సరాల కాలం గడుస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకపోవడంలోని ఆంతర్యం ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. తిరుపతి కేంద్రంగా గతంలో తెలుగు వారోత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించి దేశవ్యాప్తంగా ఉన్న కవులను కళాకారులను తిరుపతికి రప్పించి సత్కరించి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాల వారికి అందించారన్న విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలని సూచించారు. తిరుపతిలో తెలుగు సంస్కృత అకాడమీ ఉన్నట్లా? లేనట్లా? ఉంటే ఎందుకు కార్యకలాపాలు కొనసాగించడం లేదు? తెలుగు అకాడమీ చైర్మన్ గారు తెలుగు భాషాభిమానులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగు అకాడమీ చైర్మన్ లక్ష్మీపార్వతి ఇటీవల తిరుపతి పర్యటన సందర్భంగా తెలుగు సాంస్కృత అకాడమీకి శాశ్వత భవన నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులతో కలసి స్థలాన్ని కూడా పరిశీలించారు,త్వరలో స్థల సేకరణ చేసి శాశ్వత భవన నిర్మాణం ప్రారంభిస్తామని ప్రకటించారు ఆ తర్వాత అటకెక్కించారని ఆయన ధ్వజమెత్తారు. తెలుగు అకాడమీ ద్వారా వేలాది పుస్తకాలను ముద్రించి విద్యార్థులకు అందిస్తున్నామని గొప్పలు చెప్పిన విద్యాశాఖ మంత్రి ఆదిమూలం సురేష్ అకాడమీ చైర్మన్ లక్ష్మీపార్వతి వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి తిరుపతి కేంద్రంగా తెలుగు సాంస్కృత అకాడమీ కార్యకలాపాలను కొనసాగించాలని స్థానికుడిగా తెలుగు భాషాభిమానిగా డిమాండ్ చేస్తున్నానని ఆయన తెలియజేశారు.

ప్రజాప్రశ్న
శనివారం 14 అక్టోబరు 2023

# సజ్జల విధానాలతో వైసిపి గల్లంతు

▶▶ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ప్రతిపక్ష పార్టీలను అణగ దొక్కాలన్న దురుద్దేశంతో వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి అమలు చేస్తున్న విధానాలతో రానున్న ఎన్నికల్లో వైసీపీ గల్లంతవుతుందని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి గత 34 రోజులుగా వైసిపి ప్రభుత్వం జైల్లో ఉంచి ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా, తొమ్మిదేళ్లు ప్రతిపక్ష నాయకుడుగా పనిచేసిన చంద్రబాబు నాయుడుకు జైల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. చంద్రబాబుకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. చర్మ వ్యాధితో బాధపడుతున్న చంద్రబాబుకు జైల్లో వేడి నీళు సైతం ఇవ్వకుండా జగన్మోహన్ రెడ్డి అధికారులకు హుకుం జారీ చేసి, కక్ష సాధింపుకు పాల్పడుతూ వేడుక చూస్తున్నాడని విమర్శించారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో ముద్దాయిగా ఉన్న భాస్కర్ రెడ్డికి మాత్రం హుటాహుటిన సెక్యూరిటీ బెయిల్ పై ఆసుపత్రికి తీసుకెళ్లారని అన్నారు. జైల్లో 34 రోజులుగా ఉన్న చంద్రబాబు నాయుడును ఒక సామాన్య ఖైదీగా రౌడీలా, దోపిడీ దొంగలాగా ట్రీట్ చేస్తూ నానా అవస్థలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడును ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి,సజ్జల రామకృష్ణారెడ్డి లు చంద్రబాబు నాయుడుకు జైల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించకూడదని జైలు అధికారులకు జారీ చేయడం వల్ల చంద్రబాబు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తమ నాయకుడు లోకేష్ బిజెపి నేత అమిత్ షా ను కలవడాన్ని వైసిపి నేతలు వక్రీకరిస్తున్నారని అన్నారు. వైసీపీ నేతలు మాత్రం డబ్బు సంచులతో బిజెపి నేతల కాళ్లపై పడి ప్రసన్నం చేసుకోవచ్చా అని ప్రశ్నించారు. సీనియర్ బిజెపి నేత అమిత్ షా లాంటి వ్యక్తి చంద్రబాబు అరెస్టుపై లోకేష్ ను పరామర్శించడం తప్పా అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డిని భ్రష్టు పట్టించారని విమర్శించారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రధాన సలహాధారైన కేవీపీ రామచంద్రారెడ్డి ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిపాలన పరంగా సలహాలు ఇచ్చేవారని, ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండాలని కలలు కంటున్న జగన్మోహన్ రెడ్డికి తప్పుడు సలహాలు ఇచ్చి ఒక్క ఛాన్స్ తోనే జగన్ ఇంటికి పంపుతున్నారనిఅన్నారు. ఇకనైనా వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో వైద్య సేవలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. చరిత్రలో ఇప్పటివరకు కక్ష సాధింపులకు పాల్పడుతున్న జగన్మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రిని ప్రజలు చూసి ఉండరని అన్నారు. చంద్రబాబు అరెస్టు వైసిపి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని సజ్జల రామకృష్ణారెడ్డి అనడం విడ్డూరంగా ఉందన్నారు. కక్షపూరితంగా వ్యవహరిస్తూ చంద్రబాబుపై వరుసగా నాలుగు కేసులు నమోదు చేయించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వానికి,జగన్మోహన్ రెడ్డికి త్వరలో ప్రజలు గుణపాఠం చెప్తారని తెలియజేశారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరు మురళీకృష్ణారెడ్డి, సంచి కృష్ణయ్య, విజయులు నాయుడు, కంద కృష్ణారెడ్డి, గూడూరు సుధీర్ రెడ్డి,అవధానం సుధీర్, బిరదవాడ నారాయణ, నానబాల సుబ్బారావు,మల్లం రవికుమార్, చెందేటి సుజాతమ్మ,తుపాకుల కన్నెమ్మ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం

# ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా సుప్రజా దేవరాజుల



**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా సుప్రజా దేవరాజులని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ శుక్రవారం నియమించటం జరిగింది. సుప్రజ దేవరాజుల గమాట్లాడుతూ ఇవాళ దేశంలో రాష్ట్రంలో ప్రజావ్యతిరేక, అప్రజాస్వామ్య విధానాలు అవలంబిస్తున్నారు, భారత దేశ ఖ్యాతిని బలహీన పరుస్తున్నారు, ప్రజా అవసరాలను పక్కనపెట్టి,, ప్రజలను, దేశాన్ని, ధనిక, పేద దేశాలుగా మారుస్తున్నటువంటి ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నిరంతరం పోరాడుతుందని తెలియజేస్తూ,,, నాకు ఈ బాధ్యతలు ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీకి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గేకి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కి ఈ నా నియామకానికి అండ దండగా నిలబడినటువంటి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి మాజీ కేంద్ర మంత్రివర్యులు చింతామోహన్ కి ఏఐసిసి ఇన్చార్జి సెక్రటరీ మయ్యప్పన్ కి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ కి రాకేష్ రెడ్డికి ఇప్పటి వరకు అండగా ఉన్న తిరుపతి జిల్లా నగర కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నని తెలియజేశారు.

# పవన్ కళ్యాణ్ జపం చేస్తున్న సీఎం జగన్

▶▶ మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకోవాలి

▶▶ జనసేన జిల్లా కార్యదర్శి ఆలియాలి

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జపం చేస్తున్నారని జనసేన నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా విమర్శించారు. శుక్రవారం నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రెండు రోజుల క్రితం సామర్లకోటలో జరిగిన సభలో సీఎం జగన్ వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామన్నారు. సభ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు పవన్ కళ్యాణ్ గురించే మాట్లాడడం దారుణమన్నారు. సీఎం జగన్ ఏమి సందేశమిస్తారని లక్షలాది మంది ప్రజలు ఎదురుచూశారని అన్నారు. కానీ జగన్ మాత్రం పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఆయన వ్యక్తిగత జీవితం వల్ల పరిశ్రమలు వెనక్కి వెళ్లాయా , రాష్ట్రం అధోగతిపాలైందా, రోడ్లు గుంటలు పడ్డాయా అని ఆయన ప్రశ్నించారు. తాము మోసపోయాం బాబో అని ప్రజలు అనుకుంటున్నారన్నారు. ఒక్క ఛాన్స్ అని చెప్పి ప్రజలకు ఏమి చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. 2024లో జరగబోయే ఎన్నికల్లో కేవలం వైసీపీకి 20నుంచి 30 స్థానాలు మాత్రమే వస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో పవన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. గత 6 నెలల నుంచి ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు వైసీపీ ప్రభుత్వం వివరించాలన్నారు. మంత్రి రోజా .. పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడేకప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఈసారి రోజాకు నగరిలో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. మహిళా జాతికే రోజా మాట్లాడిన మాటలు అవమానకరమన్నారు. ఈ సమావేశంలో జనసేన నేతలు, వీర మహిళలు, యశ్దాని, మంజూలమ్మ , సునంద , సుల్తానా తదితరులు పాల్గొన్నారు.








# టిడిపి ఎమ్మెల్యే గా పులివర్తి నాని ని ఒక్కసారి గెలిపించండి.

▶▶ గెలిచిన ఆరు నెలల్లో గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తాం. పులివర్తి వినీల్.

▶▶ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు చట్టభదత,రిజర్వేషన్ కల్పిస్తాం....పులివర్తి వినీల్‌లి

▶▶ చంద్రబాబు అక్రమ అరెస్టుపై పల్లె పల్లెలో "బాబుతో నేను" కరపత్రాల పంపిణీ.

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టుకు నిరసనగా "బాబుతో నేను" అనే కరపత్రాలను చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ప్రతి పల్లెలో, ప్రతి వాడలో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. శుక్రవారం సాయంత్రం కొటాల పంచాయతీ పాండురంగవారిపల్లి బిసి కాలనీ , హరిజనవాడలో పులివర్తి వినీల్ పర్యటించారు. ముందుగా తమ గ్రామానికి వచ్చిన పులివర్తి వినీల్ కు కార్యకర్తలు అభిమానులు ఆహ్వానం పలికారు. మహిళలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. వినీల్ కరపత్రాలను పంచుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, పక్షపూరితమైన రాజకీయ కోణంతో ముడిపడి ఉందని, లోకేష్ బాబు పై కూడా అక్రమ కేసులు బనాయించాలని, ఎదురులేని మూర?పు పరిపాలన చేయాలని వైసిపి చూస్తున్నట్లు వినీల్ అన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలను సిఐడి అధికారులు పొందుపరచలేదని వీటన్నిటికీ 2024లో టిడిపిని భారీ మెజారిటీ తో గెలిపించాలి అని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకుడు పులివర్తి నాని....నానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వినీల్ కోరారు. వాడవాడలలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

